

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

మంగళవారం,4 నవంబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు


### తుపాను ప్రభావిత కుటుంబాలకు

## ఆర్థిక సహాయం

## నిత్యావసర సరుకుల పంపిణీ

**- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**



**రాజమహేంద్రవరం రూరల్, నవంబర్03** : మొంథా తుపాను ప్రభావిత పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు రాజమండ్రిరూరల్ శాసనసభ్యులుగోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. సోమవారం రాజవోలు పంచాయతీ కార్యాలయంలో మొంథా తుపాను సమయంలో పునరా వాస కేంద్రాల్లో బస చేసిన కుటుంబాలకి నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందచేశారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రతి కుటుంబానికి వెయ్యి రూపాయలచొప్పున,ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉన్న కుటుంబాలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మత్స్యకారుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం, ఇతర కుటుంబాలకు 25 కేజీల సూపర్ ఫైన్ బియ్యంతో పాటు ఆరు రకాల నిత్యావసర సరుకులు అంద జేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయ రంగంలో ఉన్న రైతులను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుందని, ముఖ్యంగా కౌలు రైతులు అధికంగా ఉన్నందున వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని తెలిపారు. భూమి యజమానులకు ఉన్న అపోహలను నివారిస్తూ, సాగు హక్కు పత్రాలుకేవలం కౌలురైతుల ప్రయోజనార్థ మేనని, యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదనిస్పష్టంచేశారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి, ప్రమాద స్థాయిలో ఉన్న గృహాల నుండి ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారని తెలిపారు. వాతావరణ శాఖ

- తరువాయి 2లో..

### మండల టిడిపి అధ్యక్షులుగా

## పెద్దిరాజు 2వ సారి ఎన్నిక

- పార్టీనిమరింత బలోపతం చేస్తానన్న పెద్దిరాజు
- అభినందించిన ఎమ్మెల్యే శిరీషా భాస్కర్



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** మండల టిడిపి అధ్యక్షులుగా గొల్లపూడి పెద్దిరాజు రెండవ సారి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయనసూర్య రిపోర్టర్ తో మాట్లాడుతూ మండల తెలుగుదేశం పార్టీకి చెందిగ్రామ,మండలకమిటీలలో పనిచేస్తూ నిరంతరం పార్టీ కోసమే పనిసేస్తున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుఆభీష్టం మేరకుపార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి నేను చేసిన సేవలు గుర్తించి రెండవసారి పార్టీ అధ్యక్షులుగా ఎన్ను కోవడం పట్ల నాకు మరంతబాధ్యత పెరిగి పార్టీకి ప్రజలకు సేవ చేసుకునేఅవకాశం రెండవసారి దక్కిందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,ప్రధానకార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు, అలానే మన శాసనసభ్యురాలు మిరియాల శిరీష భాస్కర్, నియోజకవర్గ పర్యవేక్షకులు కొల్లుబోయిన శ్రీనివాస్, అలానే నాతండ్రి,గురు సమానులు దంతులూరి శివరామచంద్రరాజు (శివాజీ) అలానే మండల టీడీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వీరందరి సహకారంతో రెండవ సారి తెలుగు దేశం పార్టీ రాజవొమ్మంగి మండల అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు అందరికీ పేరు పేరు నా ప్రత్యేక మైన ధన్యవాదములు తెలియచేస్తునానన్నారు. పార్టీ నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని పార్టీ మండలం లో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అలానే కార్యకర్తలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండి పార్టీ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ కార్యక్రమాలు అన్ని శక్తి వంచన లేకుండా నడిపిస్తా నని తెలియపరచడమైనదన్నారు. వన్ టు వన్, ఐ.వి.ఆర్.ఎస్కాల్ రెండిట్లో నాకు పూర్తి మద్దతు గా నిలిచిన మండల క్యాడర్‌కి టీడీపీ అధ్యక్షులు, ఏపి ఐఐసి డైరెక్టర్ పెద్దిరాజు

- తరువాయి 2లో..

## శ్రీ స్వామి,అమ్మవారి నౌక విహారం కమనీయం కడు రమణీయం

**అన్నవరం,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం తెలుగు రాష్ట్రాలఆరాధ్య దైవముగా పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామివారి కార్తీక మాస మహొత్సవాల్లో భాగంగా క్షీరాబ్ది ద్వాదశి నాడు శివ కేశవులకు ఎంతో ప్రీతికరమైన రోజుగా ఉసిరి చెట్టుకు భక్తులు పూజలు నిర్వహిస్తారు. అదే రోజు అన్నవరం శ్రీ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారిని అమ్మవారిని కొండపై భాగం నుండి ఉత్సవమూర్తులను పల్లకిలో ఆశీనులను చేసి వేదమంత్రాలతో కొండ

- తరువాయి 2లో..





## ఆశ్రమ పాఠశాలల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలి

**- ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్**



**రంపచోడవరం, మేజర్‌న్యూస్** : ఏజెన్సీప్రాంతం లోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ఎంపీడీవోలను ఆదేశించారు. రంపచోడవరంఐటీడీఏ కార్యాలయం లో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, ఏజెన్సీ డీఈవో, అడిషనల్ ఏడిఎం అండ్ హెచ్ఓ, కొంతమంది ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. అలాగే మరి కొంతమంది ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రాజెక్టు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్‌రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలు, ప్రభుత్వ గురుకులాల పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో దోమలు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేయాలని, అదేవిధంగా దోమలు పెరగకుండా పాగింగ్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో

- తరువాయి 2లో..

## మానవ మనుగడకు చెట్లే ఆధారం

### 108 మొక్కలు నాటిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్** :: మానవ మనుగడకు చెట్లే ఆధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న నందివాడ సత్యనారాయణరావు ఉద్యానవనమునందు కార్తీక మాసం పర్వదినమున శివ సంకల్పంతో మంత్రి సుభాష్ చేతుల మీదుగా 108 మారేడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సమాజంలో ప్లాస్టిక్ వినియోగం పెరిగి వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. నాటిన మొక్కలు పెరిగి పెద్దవి అయ్యేంతవరకు తగిన సంరక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఎస్‌కేపిపి ట్రస్ట్ చైర్మన్

- తరువాయి 2లో..

# బాధితుల ఆగ్రహంతో దిగివచ్చిన అధికారులు



**-పెరవలి నుండి కొత్తపల్లి మీదుగా కాపవరం రహదారి చివరివరకు సర్వేకు అంగీకరించిన తాసిల్దార్ కే నిరంజన్, ఎంపీడీవో పద్మజ**

**-పెరవలి నుండి కొత్తపల్లి మీదుగా కాపవరం వెళ్లే రహదారిలో జెసిబితో అక్రమంగా తొలగించిన రాంపులు, కట్టడాలు పరిశీలించిన అధికారులు**

**పెరవలి,మేజర్‌న్యూస్ :** పెరవలి నుండి కొత్తపల్లి మీదుగా కాపవరం వెళ్లే రహదారి నిర్మాణానికి నిర్మాణ సమయంలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లు పనిచేయడంతో ఆయన వారికి ఆకు లోను కాని వారికి కంచాలలోనూ పెడుతున్నారు. రోజుకొక విధంగా ఈ రహదారి నిర్మాణంలో సర్వే చేసిన తీరును స్థానికులు తీవ్రంగా తప్పుపడుతున్నారు. అయినవారి కోసం రెండు అడుగులు ముందుకు వేసి కానీ వారి కోసం నాలుగు అడుగులు వెనక్కి వేసి రోడ్డును తమ ఇష్టానుసారంగా తవ్వి మెట్లను, రాంపులను, కట్టడాలను తొలగించారు. ఇందులో కూడా మరో ట్విస్ట్ ఏంటంటే సర్వే నిర్వహించే సమయంలో లబ్ధిదారులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే వారి కట్టడాలను దౌర్జన్యంగా తొలగించారు. దీనిపై ఆగ్రహించిన స్థానికులు మండల అధికారులకు ఫిర్యాదు చేయడంతో తాసిల్దార్ కే నిరంజన్ ఎంపీడీవో కేయూఆర్ఎల్ పద్మజ మండల సర్వేయర్ కే గోపాలకృష్ణ తన సిబ్బందితో కలిసి నవంబర్ 3 వ తేదీ సోమవారం ప్రతిపాదిత పెరవలి నుండి కొత్తపల్లి మీదుగా కాపవరం వెళ్లే రహదారిని పరిశీలించడానికి వచ్చారు. అనుమతి లేకుండా మెట్లు, ర్యాంపులు, కట్టడాలు తొలగించిన తీరును పరిశీలించారు. స్థానికులు అధికారులను ఇక్కడ ప్రభుత్వ స్థలం ఎంత ఉంది ఎన్ని అడుగులు మేర ఉంది మీకు కావాల్సిన స్థలం ఎంత అని నిలదీయడంతో అధికారులు నీళ్లు నమిలారు. రోడ్డు విస్తరణలో రోడ్డుకు అవసరమైన అడుగులు ఎన్ని అని ప్రశ్నలు కురిపించడంతో అధికారులు రోడ్డు 18 అడుగులు మార్జిన్ ఇరువైపులా రెండు అడుగుల చొప్పున మొత్తం 22 అడుగుల విస్తీర్ణం అవసరమవుతుందని తెలియజేశారు. దీంతో స్థానికులు ఆగ్రహంతో 22 అడుగులు అవసరమైతే 33 అడుగులు ఎందుకు తీసుకున్నారు అంతవరకు కట్టడాలను తమ అనుమతి లేకుండా ఎందుకు తొలగించారని నిలదీసారు. ఈ కట్టడాలను తొలగించడానికి మీరు ఏమైనా ఆదేశాలు ఇచ్చారా అని ప్రశ్నిస్తే మేము ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని సర్వే కూడా పూర్తవలేదని చెప్పడంతో మరి అధికారులు లేకుండా ఎవరు చేశారంటూ నిలదీశారు. జరిగిన నష్టాన్ని ఎవరు పూడుస్తారు అంటూ ఆగ్రహించారు. సర్వే ఎంతవరకు చేయాలని ప్రశ్నించగా నల్లాకులవారిపాలెం, పెరవలి రెండు పంచాయతీలు మాత్రమే దరఖాస్తు చేశాయని వాళ్ల సరిహద్దుల వరకే సర్వే చేస్తామని తెలపడంతో జనం అంతా ఒకసారిగా ఆగ్రహించారు. రోడ్డు విస్తరణ అనేది మొదటి నుండి చివరి వరకు కూడా సర్వే చేయాలి కానీ సగం సగం చేయడమేమిటి ఇలాగైతే కుదరదని తెలపడంతో మీరు కూడా దరఖాస్తు చేయండి చివరి వరకు చేస్తామని హామీ ఇచ్చారు. దీనిపై మేము దరఖాస్తు చేయటమేమిటి రోడ్డు నిర్మించేది మీరు ప్రభుత్వాధికారులుగా మీరు రోడ్డుకు సరిపడా తీసుకోవాల్సిన బాధ్యత మీది అందుకు సర్వే చేయవలసింది బాధ్యత కూడా మీదే అలా చేస్తేనే చివరి వరకు చేస్తేనే మేము ఒప్పుకుంటాం లేకపోతే కుదరదని కరాకండిగా చెప్పారు. దీంతో రోడ్డు చివరి వరకు సర్వే చేస్తామని పెరవలి తాసిల్దార్ కె నిరంజన్ ఎంపీడీవో కేయూఆర్ఎల్ పద్మజ సర్వేయర్ గోపాలకృష్ణ లు హామీ ఇచ్చారు.

## స్వర్గీయ ఎన్టీ రామారావు యుగ పురుషుడు

**తెలుగు వారి కీర్తి ప్రపంచానికి చాటిన ఘనుడు**

**ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలి**

**విగ్రహావిష్కరణ సభలో మంత్రి సుభాష్**



**రామచంద్రపురం, నవంబర్ 3:** స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలే నేటి యువతకు స్ఫూర్తని, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంగా భావించి పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఎన్టీఆర్ అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం కొత్తూరులో నూతనంగా ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,అనపర్తి ఎమ్మెల్యే నల్లమెల్లి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎంపీ చుండ్రు శ్రీహరి చౌదరి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు తదితర నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగు వారి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పేదల పెన్నిధిగా, అందరిఅన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అన్నారు. ఆ మహనీయుని స్మరించుకుంటూ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, గ్రామ పెద్దలను మంత్రి సుభాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం గొప్ప నేత అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన రంజక పాలన అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమన్నారు. పేదల పెన్నిధిగా, అందరికీ అన్నగా రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో ఇనుమడింప చేశారన్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో చేపడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్, వీరబాబు, పెద్ద ఎత్తున అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి







**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక గాంధీనగర్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఆదేశాలు ప్రకారం ముమ్మరంగా రిపేర్లు మరియు పెయింటింగ్లు ఆలయ కమిటీ చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఎన్నో హంగులతో ఆలయాన్ని పలు అభివృద్ధి కార్యక్రమములు దాతల సహాయ సహకారాలుతో కార్యనిర్వహణ అధికారి సమక్షంలో కూటమి ప్రభుత్వం సమిష్టిగానాయకులు అందరూ కలిసి స్వామివారి కృపతో అభివృద్ధికి పెద్దపీట వేసినారు. ఆలయం చుట్టూ ప్రహరీ గోడలుకి మరియు ఆలయంపై శిఖరాలకి రంగులు వేస్తున్నా తీరు భక్తులు ను కనువింపు చేసేలా చైర్మన్ మరియు పాలకమండలి పర్యవేక్షణలో ఎంతోఅందంగా తీర్చి దిద్దుతున్నారు. అదేవిధంగాస్వామివారి సన్నిధిలో కళ్యాణం కనువింపు చేసేలైటింగ్‌మరియు ఆహ్లాదకరమైన వాతావరణము కలిగి ఉంటుందని,కళ్యాణ విందు శాలను దాతల సహకారంతో పునర్నిర్మాణం ఎన్నో హంగులతో తయారు చేస్తున్నామనీ పత్రికాపూర్వకంగా వాసిరెడ్డి సత్యకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్ కార్యనిర్వహణ అధికారి మరియు సిబ్బంది వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం గాంధీనగర్ కాకినాడ ధర్మకర్తల మండలి వాసిరెడ్డి సత్యకుమార్ చైర్మన్, నీలకాయల సన్నీకిరణ్,ధర్మకర్త, సాదే సత్తిబాబు ధర్మకర్త,అనకాపల్లి సత్యవేణి-ధర్మకర్త, నమ్మిసత్యవాణి ధర్మకర్త,మజ్జి లక్ష్మిధర్మకర్త, గరిమెళ్ళ లక్ష్మీనారాయణశర్మ ధర్మకర్త,అందనాపల్లి దుర్గామణి ధర్మకర్త, పొనుగుపాటి చిన సుబ్బారావుధర్మకర్త, పొందూరు రామకృష్ణమా చార్యులు ఎక్స్ అఫీషియో మెంబరు తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు చెట్లే ఆధారం

**మొదటిపేజి తరువాయి**

సలాది నాయుడు,శ్రీ అగస్త్య స్వామి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ గణేష్ శర్మ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, కవల నానాజీ, అంకం శ్రీనివాస్ పలువురు భక్తుల పాల్గొన్నారు. అనంతరం 2026 సంవత్సరానికి గాను రూపొందించిన క్యాలెండర్ ను మంత్రి సుభాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## తుపాను ప్రభావిత కుటుంబాలకు ఆర్థిక సహాయం నిత్యావసర సరుకుల పంపిణీ

**మొదటిపేజి తరువాయి**

హెచ్చరికల నేపథ్యంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రూరల్ మండలం పరిధిలో సుమారు 525 ఎకరాల్లో పంట నష్టం నమోదైనట్లు తెలిపారు. తడిసిన ధాన్యం కొనుగోలు కూడా జరుగుతోందని, రైతులపై భారం పడకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. గత 17 నెలలుగాసంక్షేమ పథకాలను నిరంతరంగా అమలు చేస్తున్నామని, త్వరలో చేతివృత్తుల వారికి "ఆదరణ" పరికరాలు పంపిణీ చేయ నున్నట్లు వెల్లడించారు. రాజవోలు గ్రామ పంచాయతీ పరిధిలోని 11 కుటుంబాలకు రూ.18,000 ఆర్థిక సహాయం అంద జేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్య క్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు నిమ్మలపూడిరామకృష్ణ,ప్యాక్ సొసైటీ చైర్మన్ వల్లూరి చెంచురాజు,ఎం.సువర్ణకుమారిమరియుస్థానికులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులుగా పెద్దిరాజు 2వ సారి ఎన్నిక

**మొదటిపేజి తరువాయి**

కృతజ్ఞతలుతెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రంప చోడవరం పార్టీ కార్యాలయంలో ఎంఎల్ఏశిరీష దేవి, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులుమఠం విజయ భాస్కర్ పెద్దిరాజును పూలమాలలు వేసిఅభినందించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్,ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు,గణజాల తాతారావు, భారంగి అనుదీప్, చెక్కా పండు,జెట్టి మధు,మరిచర్ల శ్రీనివాస్,గంగ,నమ్మి అప్పారావు తదితరులు వున్నారు.

## శ్రీ స్వామి,అమ్మవారి నౌక విహారం కమనీయం కడు రమణీయం

**మొదటిపేజి తరువాయి**

దిగువున గల పంపా సరోవరం వద్దకు తొడుకోని వచ్చి అర్చకులు, వేద పండితులు మంగళ వాయిద్యాలు నడుమ స్వామి, అమ్మవార్లకు పూజారి కార్యక్రమాలు నిర్వహించి సర్వాంగ సుందరంగా అలంకరించిన హంస వాహనంపై స్వామి, అమ్మవార్లను ఆశీనులు చేసి పంప సరోవరంలో ముమ్మారు విహరించి తెప్పోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు బాణసంచా భక్తులకు కనువిందు చేసే విధంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈర్ల సుబ్బారావు, వంశపారంపర్య ధర్మకర్త ఐవీ రోహిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రత్తిపాడు శాసన సభ్యురాలు పరుపుల సత్య ప్రభ రాజా, తుని నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు యనమల రాజేష్, డీఎస్పీ శ్రీహరి రాజు, పోలీసు శాఖ, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలి

**మొదటిపేజి తరువాయి**

విద్యార్థులకు అందజేస్తున్న భోజనాలు నాణ్యత ఏ విధంగా ఉన్నది పరిశీలించి, నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి పరీక్షలు చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఎంపీడీవోలు తరచూ పాఠశాలలు తనిఖీ చేయాలన్నారు. రాజవొమ్మంగి మండలం సంజీవనగర్, జడ్డంగి విలీనం అయిన స్కూళ్లకు గ్రామసభ నిర్వహించి నివేదిక సమర్పించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఒక్కొక్క మండలంలో ఎన్ని స్కూళ్ళు దత్తత తీసుకున్నది ఎంపీడీవోలను ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు ఎర్రంశెట్టి రాజు,సాల్మన్‌రాజు,కుమార్, యాదగిరి ఈశ్వరరావు పాల్గొన్నారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో వివేక వాణి కార్యక్రమం




**కాకినాడ, మేజర్ న్యూస్** : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ మరియు పిజీ కళాశాలలో ది.03.11.2025 వ తేదీన వివేకానంద స్వామి చికాగో కాన్ఫిరెన్స్‌లో జరిగిన పలు అంశాలపై కళాశాల విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె.కరుణ తెలిపారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న డా॥ కె. పార్థసారధి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ యువత దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు అని అన్నారు. వివేకానంద అసలు పేరు నరేంద్రనాథ్ దత్త అని, ఆయన 1863 కలకత్తాలో జనవరి 12న జన్మించారని అన్నారు. యువతను ప్రేరేపిస్తూ వివేకానంద చేసిన ప్రశంగాల సారాంశాలను కళాశాల ప్రధమ సంవత్సరం విద్యార్థినులకు వివరించారు. అనైక్యత, యూనిటీ, డైవర్సిటీ వంటివి వుండాలని ఆర్.ఎస్.ఎస్. ఎలా అయితే కృషి చేస్తుందో అలాగే యూనిటీ, డైవర్సిటీ వంటివి ఎప్పటినుంచో వున్నాయని, వాటిని రూపుమాపాలని అన్నారు. ప్రతి కళాశాలలో వివేకానంద జన్మదినం జనవరి12వ తేదీన నేషనల్ యూత్ డే గా జరపాలని అన్నారు. కొలంబో నుంచి కన్యాకుమారి వరకు వివేకానంద అనేక ఉపన్యాసాలను నిర్వహిస్తూ యూనిటీనీ ప్రేరేపించాలని అన్నారు.ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ చికాగోలో జరిగిన చికాగో వరల్డ్ రిలీజియస్ కాన్ఫరెన్స్‌లో చర్చించిన ముఖ్య విషయాలను వివరిస్తూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన డా॥ కె.పార్ధసారథి అవగాహన కల్పించారని ఆమె తెలిపారు. అలాగే యూత్ పవర్ వంటి అంశాలు విద్యార్థి జీవితాన్ని సన్మార్గంలో మలుచుకోవడానికి దోహదం చేస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.నాగ శ్రీకాంత్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.నీరజ, మెంబర్ ఆర్.ఎస్.ఎస్ సత్యసూర్య, నంద కిషోర్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అఫీసర్ పి. సురేఖ దేవి, అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు పర్వత సురేష్ ఆధ్వర్యంలో అన్న సమారాధన



**శంఖవరం,మేజర్‌న్యూస్** : మండలంలోని కత్తిపూడి గ్రామంలో శ్రీ కృష్ణుని ఆలయం పక్కన అయ్యప్ప సేవా సంఘం సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమంలో కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకుని ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు పర్వత సురేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు, స్వాములకు అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పర్వత సురేష్ నేరుగా అయ్యప్ప మాలదారులకు, స్వామివారి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, వెన్న ఈశ్వరుడు, బద్ది రామారావు, కీర్తి సుభాష్, పొలం చిన్న పాల్గొని అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సమారాధనలో స్వయంగా పాల్గొని స్వాములకు స్వయంగా వడ్డన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో కత్తిపూడి గ్రామంలో స్వాములకు పరిసర గ్రామ ప్రాంత స్వాములకు ప్రతిరోజు సుమారు 500 మందికి దాతలు మరియు గ్రామస్తులు పెద్దలు సహకారంతో ఈ అన్న సమారాధన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర వాసు, వరప్రసాద్, జట్ల శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్, దాసరి రాకేష్, శివ, పడాల కృష్ణ మూర్తి, నక్కా శ్రీనివాస్, పర్వత బాబీ, కీర్తి మురళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విశ్వకర్మ లెజెండ్స్ ఘనంగా కార్తీక వన సమారాధన




**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ కొవ్వాడ దొర గారి తోటలో శ్రీ విశ్వకర్మ లెజెండ్స్ మరియు ఆర్గనైజ్డ్ బై లెజెండ్ బ్రహ్మశ్రీ నెల్లిపూడి ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక శుద్ధ పంచమి సందర్భంగా సుమారు 25 మంది దంపతులచే నిర్వహించిన శ్రీరామ సత్యనారాయణ స్వామివారి వ్రతం పురోహితులు నాగేంద్ర ఆచారి చేతుల మీదుగా జరిగినది. తరువాత ఉదయం 8.30 నుండి అల్పాహారం తర్వాత మామిడి తోటలో పిల్లా పాపా, యువతీయువకులు, పెద్దలు, బంధుమిత్రులు అందరూ కలిసి ఉత్సాహంగా వనసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. హౌసీ వంటి ఆటలు ఆడారు. త్యాగరాజ కృతులు తదితరాలు పాడారు. మధ్యాహ్నం విందు అనంతరం మరల ఆటలలో పాల్గొని, గెలుపొందినవారు లెజెండ్స్ చేతుల మీదుగా వచ్చిన బహుమతులు తీసుకొని ఆనందంగా ఇంటికి తిరుగు ప్రయాణం అవ్వడంతో ఈ వన సమారాధన ముగిసింది.

# విద్యార్ధులకు దంత పరిరక్షణపై అవగాహన

**పెడవేగి,మేజర్‌న్యూస్:** సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో సోమవారం దుగ్గిరాల గ్రామంలో ఉన్న ఫాదర్ సిల్వియో పాస్కాలి పాఠశాలలో జాతీయ టూత్ బ్రషింగ్ దినోత్సవ వారోత్సవం సందర్భంగా మాస్ (బ్రషింగ్ కార్యక్రమం జరిగినింధి.ఈ కార్యక్రమంలో దంతాలను ఎలా పరిశుంభం చేసుకోవాలో నృత్యం,డెమో ప్రదర్శన ద్వారా చూపించారు. దంత సంరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. దంతాలు పరిశుభ్రంగా. ఉంచుకోకపోతే జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ఉచితంగా టూత్ పేస్టులను ఇచ్చారు.సెక్రటరీ, కరెస్పాండెంట్ రెవ ఫాదర్ జి.మోజెస్,ఎడ్మినిస్ట్రేటర్,రెవ ఫాదర్ ఫెలిక్స్, డా.ఎన్ స్లీవరాజు ఎంతగానో ప్రోత్సాహించి అభినందించారు సిస్టర్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాదంత వైద్య విభాగ హెచ్. బడి డా. ఎమ్ పావన సంధ్య, డా.టి ప్రశాంత్ స్టాఫ్, డా.సంహిత స్టాఫ్, ప్రజాదంత వైద్య విభాగ హౌస్ సర్జన్లు తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : పవిత్ర కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా మండలంలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఓం నమఃశివాయ,హరహర మహా దేవ శంభో శంకర అంటూ భక్తులు చేసిన శివనామస్మరణతో ఆలయాలన్నీ మారుమోగాయి. ప్రముఖ పుణ్యక్షేత్రం ర్యాలి శ్రీ ఉమా కమండలేశ్వర వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి క్షేత్రంలో వేంచేసియున్న క్షేత్రపాలకుడు శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామివారి ఆలయం ఆత్రేయపురం బాలా త్రిపుర సుందరి రాజరాజేశ్వరస్వామి ఆలయంలో రెండవ సోమవారం కార్తీకమాసం సందర్భంగా భక్తుల జన సందోహం. దేవాలయంలో వేకువజాము నుండే విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయ పరిసరాలన్నీ కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కుమార్, మనోజ్, వర్మ, జూనియర్ అసిస్టెంట్లు వై.శ్రీను, నందీశ్వరుడు, ప్రసాద్, కనకయ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు నిర్వహించారు.

# మత్స్యకార కుటుంబాలకు బియ్యం పంపిణీ

**- మత్స్యకార కుటుంబాలకు భారత చైతన్య యోజన పార్టీ అండగా ఉంటుంది.**
**- భారత చైతన్య యువజన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీను**



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్** : సముద్రంలో సంభవించే తుఫానులు, ఆటుపోట్లు కారణంగా సముద్ర కెరటాలు ఎగిసిపోవడంతో తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారుల గృహాలు కోతకు గురై తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవటం లేదని భారత చైతన్య యువజన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ సీరం శ్రీను అన్నారు. ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా ఉప్పాడ జగ్గరాజుపేటలో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు సోమవారం వివిఎస్ ఆడిటోరియంలో భారత చైతన్య యోజన పార్టీ ఆధ్వర్యంలో బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఇటీవల భారత చైతన్య యోజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ తీర ప్రాంతంలో పర్యటించడం జరిగిందన్నారు.మత్స్యకార సమస్యలను విని జీవనోపాధి కోల్పోయిన 100 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు బియ్యాన్ని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. తీర ప్రాంత శాశ్విత రక్షణకు భారత చైతన్య యోజన పార్టీ మత్స్యకారుల తరపున పోరాడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో అత్తిలి రాజు, ప్రత్తిపాడు నియోజవర్గం నాయకులు వేపూరి శ్రీను, మేరుకుర్తి శివ, గింజల రాజు, గింజల శివ, మీరుపూర్తి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# రాష్ట్రస్థాయి ఉద్భవ్ - 2025 కళా ఉత్సవ్ ఘనంగా ప్రారంభం







**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల రాష్ట్రస్థాయి ఉద్భవ్ – 2025 కళా ఉత్సవ్ ఉత్సవాలు మారేడుమిల్లి లో సోమవారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. గురుకులాల జాయింట్ కార్యదర్శి వై.వి.ఎస్.ప్రసాద్ ముఖ్య అతిథిగా మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభమైన ఉద్భవ్ –2025 కల్చరల్ అండ్ లిటరరీ పెస్ట్, కళా ఉత్సవ్ కార్యక్రమంలో డిప్యూటీ సెక్రటరీలు మధుసూదన్ వర్మ, కిషోర్ బాబు, మారేడుమిల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు సార్ల లలిత కుమారి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, అడిషనల్ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సరిత, తహసిల్దార్ పి.బాలాజీ, ఎంపీడీవో కిషోర్, వైస్ ఎంపీపీ ఎల్.రవికుమార్, సర్పంచ్ కొండా జాకోబ్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి కల్చరల్ ప్రోగ్రామ్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుకులాల జాయింట్ కార్యదర్శి వై.వి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రస్థాయి ఉద్భవ్ 2025 ఆరో మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలల ఉత్సవాలకు మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 28 మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఈ ఉత్సవాలకు బాలురు 346 మంది, బాలికలు 634 మంది మొత్తం 980 మంది 28 మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు వివిధ పాఠశాలలు నుండి రావడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆయా విద్యా సంస్థల సిబ్బంది 300 మంది రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి.సాయి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఈ ఆర్ఎంఎస్ ఉత్సవాలు గిరిజన బాలబాలికలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి విద్యార్థికి చదువే తలరాతలను మార్చేస్తుందని ఆయన అన్నారు. ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు రానున్న రోజుల్లో మీ గ్రామాలలో ప్రజలకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న బాలబాలికలు పెద్ద వేదికగా మీ ప్రతిభను కనబరుచుకునే విధంగా ఈ ఉత్సవాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని విద్య నేర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఎప్పటికప్పుడు చదువుకుంటే ఈజీగా చదువు నేర్చుకోవచ్చునన్నారు. మీకు నచ్చిన కల్చరల్ ప్రోగ్రామ్స్ నేర్చుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. డిప్యూటీ సెక్రెటరీ మధుసూదన్ వర్మ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల కోసం రాష్ట్రంలో 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం గొప్ప విశేషమన్నారు. గిరిజన విద్యార్థులు పేదరికం నుండి బయటికి రావాలంటే విద్య ఒక్కటే ముఖ్యమైన మార్గమని ఆయన అన్నారు. గిరిజన విద్యార్థులు వారి నైపుణ్యాలను రుజువు చేసుకునే విధంగా ఈ ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. డిప్యూటీ జాయింట్ సెక్రెటరీ ఎం.జి.కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుంటే మంచి జీవితం ఉంటుందన్నారు. గిరిజన విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కేంద్ర ప్రభుత్వం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెట్ కన్సల్టెంట్ జి.కృష్ణారావు మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు సంబంధించిన విద్యార్థులకు క్వాలిటీ విద్యను అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ ఎంఆర్ఎస్ పాఠశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో 725 మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరుకు ప్రతిపాదించగా ముందుగా 473 పాఠశాలలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా మన రాష్ట్రంలో 28 మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు కేంద్ర ప్రభుత్వం మంజూరన్నారు. భారతదేశంలో విద్య అందించడంలో మూడో స్థానంలో ఈ ఆర్ఎంఎస్ పాఠశాలలు ఉన్నవని ఆయన తెలిపారు. టాటా మోటార్ సంస్థలలో వివిధ రకాల ఉద్యోగాలు ఏర్పాటు చేసే విధంగా ఈ ఆర్ఎంఎస్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం 1200 మందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. గిరిజన విద్యార్థుల ఇంజనీరింగ్, డాక్టర్ల చదువుల కోసం 40 మంది విద్యార్థులకు చింతపల్లిలో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వివిధ గిరిజన తెగలకు సంబంధించిన సాంస్కృతిక సాంప్రదాయాలు కాపాడుకునే విధంగా గిరిజనులందరూ రానున్న తరాలవారికి తెలియపరచాలని ఆయన అన్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మొత్తం ఇంగ్లీష్ మీడియంలోనే ఉంటుందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించుకునేందుకు ఈ ఆర్ఎంఎస్ పాఠశాలలు ఎంతో దోహదపడతాయన్నారు. మారేడుమిల్లి వైస్ ఎంపీపీ ఎల్.రవికుమార్, సర్పంచ్ కొండా జాకాబ్, తహసిల్దార్ పి.బాలాజీ, ఎంపీడీవో కిషోర్ కుమార్, అడిషనల్ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సరిత, ఈఆర్ఎంఎస్ ప్రిన్సిపాల్ కల్చరల్ ప్రోగ్రామ్‌లు గురించి మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారిని మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్ సాలువాలతో మెమొంట్లతో సత్కరించడం జరిగింది. మొదటిరోజు వివిధ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులతో కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది.

# జి.అజితకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు జి.అజిత సమర్పించిన సిద్ధాంత వ్యాసం జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. జి.అజిత ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు లభించింది.జి.అజిత సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'అనలైజింగ్ ది పెర్ఫార్మెన్స్ ఆఫ్ డిస్ట్రిబ్యూటివ్ వీడియో కోడింగ్ యూజింగ్ వేవ్‌లెట్ ట్రాన్స్‌ఫార్మ్' ను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, జేఎన్‌టీయూకే కాకినాడ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ రిటైర్డ్ ప్రొఫెసర్ డా. ఐ.శాంతిప్రభ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# టీడీపీ మండల అధ్యక్షుడిగా బొల్లా పుల్లయ్య



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల అధ్యక్షుడిగా అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన బొల్లా పుల్లయ్య ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం (అధిష్టానం) నుంచి సోమవారం ఎన్నిక వివరాలు వెలువడ్డాయి. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆధ్వర్యంలో ఎటపాక టీడీపీ మండల అధ్యక్షులుగా బొల్లా పుల్లయ్య ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచిందన్నారు.డ్వాక్రా గ్రూపుల స్థాపన నుంచి ప్రతి రంగంలో మహిళలను అభివృద్ధి పరచిన ఘనత టీడీపీదేనని ఆయన కొనియాడారు.తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెచ్చి,ప్రతి గ్రామంలోను తెలుగుదేశం పార్టీ జెండా ఎగుర వేయడమే లక్ష్య మని,గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ కు,సోసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, వైస్ యంపిపి దొంతు మంగేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు బాచినేని మలయ్య, మాజీ వైస్ యంపిపి రావి మాధవరావు, మాజీ యంపిటీసి సూర్యనారాయణ చౌదరి, ఎస్టీ సెల్ నాయకులు పెనుబల్లీ సాయి,టీడీపీ సీనియర్ నాయకులు చంద్రా రఘు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని మరియు జిల్లా నాయకులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని ఆయన అన్నారు. టీడీపీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లా పుల్లయ్యకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, దుశ్శాలువా కప్పి సన్మానించారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, గోమ్ము కొత్తగూడెం యంపిటీసి పాయం దేవి, గౌరీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము, గౌరీదేవిపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉలవల శివ కనక రాజు, టీడీపీ నాయకులు దానె రాజు, పంతాడి అంజి, గారపాటి చంద్ర శేఖర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి



రామచంద్రపురం, నవంబర్ 3 : రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో నిర్మించిన రోగుల విశ్రాంతి భవనాన్ని సత్యంవాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, పురపాలకసంఘం చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవిలు ప్రారంభించారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆస్పత్రికీ వచ్చే రోగుల కోసం విశ్రాంతి భవనాన్ని నిర్మించిన రిటైర్డ్ లైన్ ఇన్ స్పెక్టర్ అబ్దుల్ కరీంను వాసంశెట్టి సత్యం, గాదంశెట్టి శ్రీదేవీలు అభినందించారు. సామాజికసేవలో ముందుండే అబ్దుల్ కరీంను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు. గతంలో కూడ కరీం రామచంద్రపురం పట్టణంలోని ముస్లీంల శ్మశాన వాటికను అభివృద్ధి చేయడంతో పాటు ఉర్ధూ పాఠశాలలో వంటగది, ఉర్ధూ పాఠశాల భవనాన్ని నిర్మించి ఎందరికో మార్గదర్శకులుగా నిలిచారని వారు కొనియాడారు. తమ ఉన్నతికి కన్నవాళ్ళు పడ్డ కష్టానికి కొంతవరకైనా రుణం తీర్చుకునే ప్రయత్నం చేయాలంటారు పెద్దలు. అదే బాటలో అబ్దుల్ కరీం పయనిస్తూ తమ తల్లిదండ్రులపై ఉన్న ప్రేమను చాటుకోవడానికి వారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వాసంశెట్టి సత్యం కొనియాడారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అమ్మాజీ, గాదంశెట్టి శ్రీధర్ ,గడి గోవింద్,తదితరులు పాల్గొన్నారు.

# భక్తజనంతో శోభిల్లిన వెంకన్న క్షేత్రం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో. కార్తిక మాసం రెండవ సోమవారం భక్త జనంతో సోబిల్లింది భక్త జనంతో శోభిల్లింది. వేలాది మంది భక్తులతో పరిసరాలన్నీ గోవిందనామ స్మరణతో ప్రతిధ్వనించాయి. ఆలయంలో అష్టోత్తర పూజలు నిత్య కళ్యాణం, గోపూజ, పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారి దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. నిత్యా అన్నదాన పథకానికి వీరవాసరం మండలం చింతలకొటిగరువు చెందిన పంజా జయరామ్, లావణ్య, దంపతులు రూ.50,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు. దాతలకు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, జూనియర్ అసిస్టెంట్ వై.శ్రీను, శ్రీ స్వామివారి చిత్రపటం అందజేశారు.

# సమస్యలు పరిష్కరించాలని గిరిజనులు ధర్నా




**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రంపచోడవరం డివిజన్ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) కమిటీ ఆధ్వర్యంలో గిరిజనులు స్థానిక ఐటీడీఏ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ముందు ఏఐకేఎంఎస్ భవనం నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీగా ఆదివాసీలు నిరసన ప్రదర్శన చేసారు. అనంతరం ఐటీడీఏ అధికారులకు, సబ్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు పల్లాల లచ్చిరెడ్డి, కుంజా దూలయ, కె.బాలు రెడ్డి, ఇల్లా బాలురెడ్డి, పల్లాల అశోక్, ఐ.రమణ కె.మురళీ, ధర్మారెడ్డి, సుగ్రీవుడు, పి.ఆదిలక్ష్మి, అన్నిక పండమ్మ పాల్గొన్నారు. ఈ ఆందోళన కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిస మద్దతు తెలియజేసారు. రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ పరిధిలోని ఆదివాసులు అభివృద్ధి చెందాలంటే అనేక సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఆదివాసీలు సాగు చేసుకుంటున్న అన్ని రకాల భూములకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని, రంపచోడవరం ప్రత్యేక ఆదివాసి జిల్లా చేయాలని, ఏజెన్సీలో బ్రాంది షాపులు, బెల్టు షాపులు, నాటు సారా తయారీ, గంజాయి వంటి మత్తు పానీయాలపై ఉక్కు పాదం మోపాలని, 1/70 అటవీ హక్కుల చట్టం, పీసా చట్టం అమలు చేయాలని, ఏజెన్సీలో అదివాసులకి ప్రత్యేక జీవో తీసుకువచ్చి 100 శాతం ఆదివాసీలకు ఉద్యోగం యివ్వాలని, ఏజెన్సీలో మారుమూల గ్రామాలకు ఆర్.టి.సి. బస్సులు తిప్పాలని, గ్రామ పంచాయితీలకు నిధులు ఎక్కువ ఇచ్చి సిసి రోడ్లు, వీధి దీపాలు, డ్రైన్లు, పారిశుధ్యం, మంచినీటి బోర్లు, కుళాయిలు వేయించాలని, ప్రతీ కుటుంబానికి 5 ఎకరాల వ్యవసాయ భూమి 5 ఎకరాల మెట్ట భూమి సాగుకు శాశ్వత పట్టా ఇవ్వాలని, రంపచోడవరం డివిజన్ కేంద్రంలో ఆర్.టి.సి. డిపో నిర్మించాలని, రంపచోడవరం డివిజన్ కేంద్రంలో జీడిమామిడి బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతీ కుటుంబానికి తెల్లి రేషను కార్డు ఉన్న ఆదివాసీలకు కొండరెడ్డి, కొండకొమ్మరి, కొండ కాపు, దొర అని తేడా లేకుండా నిరుపేద ఆదివాసీకి పిఎం జన్మన్ స్కీములో హౌసింగ్ మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్‌గా ఒక లక్ష రూపాయలు ఆదివాసుల ఇండ్లకు మంజూరు చేయాలి. బాతు రూములు నిర్మించాలని, 2016, 2017 సం.లో నిర్మించిన ఇండ్లకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలి. మధ్యలో ఆగిపోయిన ఇండ్లు పూర్తి చేయాలని, 10 ఎకరముల భూమి ఉన్న వారికి రద్దు చేసి తెల్ల రేషను కార్డులు, వితంతు, ఒంటరి మహిళ, వికలాంగు, అన్ని రకాల పెన్షన్లు తిరిగి మంజూరు చేయాలని, జీడిమామిడి రైతుకు భీమా, గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామి పథకంలో ఒక కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి. పారలు, గునపాలు, గమేలాలు మెడికల్ కిట్ ఇవ్వాలని, హెల్త్ సబ్ సెంటర్ వున్న చోట ప్రతీ వారానికి 2 రోజులు మెడికల్ క్యాంపు పెట్టాలని, రంపచోడవరం డివిజన్ కేంద్రంలో మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని, పాపికొండలు అభయారణ్యం రద్దు చేయాలని, గ్రామాలకు లింకు రోడ్లు, వంతెనలు, బ్రిడ్జిలు నిర్మించాలని, ఆదివాసులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులు గిట్టుబాటు ధరలు కల్పించాలని, నిత్యావసర సరుకులు జిసిసి ద్వారా గ్రామాలకు సరఫరా చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు నష్టపరిహారం తక్షణమే అందించాలని, 500 జనాభా కలిగిన గిరిజన గ్రామాలను ప్రత్యేక పంచాయితీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# ఆత్రేయపురంలో అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : మండల కేంద్రం ఆత్రేయపురంలో సోమవారం అయ్యప్ప దీక్షాపరులు నగర సంకీర్తన చేశారు. కార్తీకమాసం సందర్భంగా గ్రామంలో అయ్యప్ప స్వాములు స్వామీ శరణం సంకీర్తన చేస్తూ గ్రామ వీధుల్లో అయ్యప్ప స్వామి విగ్రహంతో తిరగడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. గురుస్వామి గంగరాజు స్వామి ఆధ్వర్యంలో 40 మంది అయ్యప్ప స్వాములు నగర సంకీర్తనలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ సమరభేరి" సభను విజయవంతం చేయండి



## –బీఎస్పీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ గునపర్తి అపురూప్

**శంఖవరం, మేజర్‌న్యూస్** : బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన కాకినాడ సూర్యకళామందిర్ లో రాజ్యాంగ రక్షణ సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జ్ గునపర్తి అపురూప్ పిలుపునిచ్చారు. బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని రాజ్యాంగ రక్షణ సమరభేరి సభను ఏర్పాటు చేయడం జరిగింది. కాకినాడ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పర్యటనలలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో గ్రామాలలో శంఖవరం, ఎస్ జగ్గంపేట గ్రామ ప్రజలకు రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ చైతన్య పరచడం జరిగిందని కాకినాడలో జరగబోవు రాజ్యాంగ రక్షణ సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు మాత సుబ్రహ్మణ్యం (సుబ్బు బాయ్) కరపత్రాన్ని ఆవిష్కరించి ప్రజలకు పిలుపునిచ్చారు. యావత్తు దేశాలకు దీటుగా రూపొందించిన భారత రాజ్యాంగం పరిరక్షణ కావాలంటే ప్రజల్లో భారత రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని, మానవ హక్కులను కాపాడుకునేందుకే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా బీఎస్పీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ గునపర్తి అపురూప్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ కాకినాడ జిల్లా ట్రెజరర్ సాధనాల రాజు, ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు కొంగు రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బత్తిన తాతాజీ, శంఖవరం గ్రామ దళిత నాయకులు బూర్తి చక్ర రావు, శంఖవరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుద్దాటి నాగేశ్వరరావు,రావు, బీఎస్పీ శంఖవరం మండల అధ్యక్షుడు గునపర్తి రాఘవ, బీఎస్పీ ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు గుడాల జాన్, ఎస్ జగ్గంపేట మాజీ సర్పంచ్ బొబ్బరాల చక్ర రావు, చిక్కాల నాగేశ్వరరావు, ప్రత్తిపాటి కామేశ్వరరావు, బోడపాటి రమణ, బోడపాటి మణిబాబు, మరియు బీఎస్పీ కమిటీ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం స్వాధీనం

### – సుమారు ఐదు టన్నుల రైస్ సీజ్



**రావులపాలెం, మేజర్ న్యూస్** : రావులపాలెం డిగ్రీ కాలేజ్ ఎదురుగా జాతీయ రహదారి చెంత అక్రమ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పాలకొల్లు నుంచి జొన్నాడ తరలిస్తున్న జక్కంశెట్టి శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద 94 బస్తాలు బియ్యం సుమారుగా 4600 కేజీలు బియ్యాన్ని, టాటా ఏసీ వాహనాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు, విజిలెన్స్ అధికారులు ఇచ్చిన పిర్యాదుపై రావులపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు రావులపాలెం ఎస్సై జి.చంటి తెలిపారు.

## అయ్యప్ప భక్తులకు టిడిపి నేత పర్వత సురేష్ ఆధ్వర్యంలో అన్న సమారాధన



**శంఖవరం, మేజర్ న్యూస్ :** మండలంలోని కత్తిపూడి గ్రామంలో శ్రీ కృష్ణుని ఆలయం పక్కన అయ్యప్ప సేవా సంఘం సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమంలో కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకుని ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు పర్వత సురేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు, స్వాములకు అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పర్వత సురేష్ నేరుగా అయ్యప్ప మాలదారులకు, స్వామి వారి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, వెన్న ఈశ్వరుడు, బద్ధి రామారావు, కీర్తి సుభాష్, పొలం చిన్న పాల్గొని అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సమారాధనలో స్వయంగా పాల్గొని స్వాములకు స్వయంగా వడ్డన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో కత్తిపూడి గ్రామంలో స్వాములకు పరిసర గ్రామ ప్రాంత స్వాములకు ప్రతిరోజు సుమారు 500 మందికి దాతలు మరియు గ్రామస్తులు పెద్దలు సహకారంతో ఈ అన్న సమారాధన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర వాసు,వరప్రసాద్, జట్ల శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్, దాసరి రాకేష్, శివ,పడాల కృష్ణ మూర్తి, నక్కా శ్రీనివాస్, పర్వత బాబీ, కీర్తి మురళి తదితరులు పాల్గొన్నారు.

## తీపర్రు గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా రాము



**పెరవలి, మేజర్ న్యూస్** : తీపర్రు శాఖా గ్రంధాలయ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులు నవంబర్ మూడవ తేదీ సోమవారం ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్రంధి శ్రీరామచంద్రమూర్తి రాము, ఉపాధ్యక్షులుగా బోగవెల్లి నాగేశ్వరరావు, సెక్రటరీగా కుమారి మిరియాల ధనప్రియ, జాయింట్ సెక్రటరీగా రాలి చిన్న త్రిమూర్తులు మరియు 11 మంది కమిటీ సభ్యులు నియమితులైనారు . కన్వీనర్ గ్రంథాలయ అధికారిని పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

# 'రాజ్యాంగ రక్షణ సమరభేరి' సభను విజయవంతం చేయండి



**– బీఎస్పీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ గునపర్తి అపురూప్**

**శంఖవరం,మేజర్‌న్యూస్** : బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన కాకినాడ సూర్య కళామందిర్ లో రాజ్యాంగ రక్షణ సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జ్ గునపర్తి అపురూప్ పిలుపునిచ్చారు. బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని రాజ్యాంగ రక్షణ సమరభేరి సభను ఏర్పాటు చేయడం జరిగింది. కాకినాడ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పర్యటనలలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో గ్రామాలలో శంఖవరం, ఎస్ జగ్గంపేట గ్రామ ప్రజలకు రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ చైతన్య పరచడం జరిగిందని కాకినాడలో జరగబోవు రాజ్యాంగ రక్షణ సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు మాత సుబ్రహ్మణ్యం (సుబ్బు బాయ్) కరపత్రాన్ని ఆవిష్కరించి ప్రజలకు పిలుపునిచ్చారు. యావత్తు దేశాలకు దీటుగా రూపొందించిన భారత రాజ్యాంగం పరిరక్షణ కావాలంటే ప్రజల్లో భారత రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని, మానవ హక్కులను కాపాడుకునేందుకే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా బీఎస్పీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ గునపర్తి అపురూప్ సూచించారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ కాకినాడ జిల్లా ట్రెజరర్ సాధనాల రాజు, ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు కొంగు రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బత్తిన తాతాజీ, శంఖవరం గ్రామ దళిత నాయకులు బూర్తి చక్రరావు, శంఖవరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుద్దాటి నాగేశ్వరరావు, రావు, బీఎస్పీ శంఖవరం మండల అధ్యక్షుడు గునపర్తి రాఘవ, బీఎస్పీ ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు గుడాల జాన్, ఎస్.జగ్గంపేట మాజీ సర్పంచ్ బొబ్బరాల చక్రరావు, చిక్కాల నాగేశ్వరరావు, ప్రత్తిపాటి కామేశ్వరరావు, బోడపాటి రమణ, బోడపాటి మణిబాబు, మరియు బీఎస్పీ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 6 అర్జీలు





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్టీఓ కార్యాలయ ఏఓ మాధవరావు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఇ రవిశంకర్, డిఎల్పిఓ కార్యాలయ ఏవో మైథిలి ఇరిగేషన్ ఏఈ నిమ్మకాయల శ్రీనివాస్ కుమార్ , మున్సిపల్ సిబ్బంది ప్రసాద్, డివిజన్ లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలోని వేంచేసి ఉన్న శ్రీ విశ్వేశ్వర చంద్రశేఖర స్వామి వారి దేవస్థానం నందు ( శివాలయం) కార్తీక మాసం పురస్కరించుకొని వేలాది సంఖ్యలో భక్తులు శ్రీ స్వామివారిని దర్శించు కోవడం జరిగింది. దీనిలో భాగంగా పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కే. జగదీశ్వరరావు స్వాగతం పలికి, స్వామివారి దర్శనం కల్పించి స్వామివారి చిత్రపటం అందజేశారు. అలాగే భక్తులకు దర్శనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌లో పేదలకు ఉచిత అన్నదానం



జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో సోమవారం జగ్గంపేట కు చెందిన స్వర్గీయ డాక్టర్ గోలి సత్య కృష్ణ జ్ఞాపకార్థం వారి శ్రీమతి గోలి సూర్యకుమారి, కుటుంబ సభ్యులుఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాలు రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు,జగ్గంపేటమండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వారం అన్న క్యాంటీన్ గోలి సూర్యకుమారి ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాండ్రంగి రాంబాబు, సిద్ధ రామ్ పవన్ కుమార్ మండపాక అప్పన్న దొర, పీల మహేష్, ఎండి కాజా, వెలిశెట్టి బుజ్జి, రీస్ రమణ, నకిరేడ్డి సూర్యావతి, యల్లమిల్లి సీఎం, అల్లు అంజిబాబు, గంటా రమణ, మారిశెట్టి గంగ, చెలికాని హరిగోపాల్, తోట అనిల్, వాన శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కాలువ గట్ల భద్రతకు చర్యలు - చైర్మన్,వైస్‌చైర్మన్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : కాలవ గట్ల భద్రత, పటిష్ట కు, భవిష్యత్తులో ఆదాయ మార్గాలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే గ్రేట్ గ్రీన్‌వాల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టులో భాగమైన కెనాల్ బండ్ ప్లాంటింగ్ కు రాష్ట్రంలోమొట్టమొదటిసారిగా బాంబుసా తుల్డా అనే అరుదైన వెదురు జాతి పెంపకం చేయడం జరుగుతుందని తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ ఎం. సునీల్ కుమార్, వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం రాజమండ్రి డిఎఫ్ఓ శ్రీనివాసును చైర్మన్, వైస్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రాజెక్టులో భాగమైన కెనాల్ బండ్ ప్లాంటింగ్ వ్యవహారంపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎం. సునీల్ కుమార్, వైస్ చైర్మన్ టి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు కు సంబంధించి ఏపీ స్టేట్ ఫారెస్ట్ అకాడమీ డీఎఫ్ఓ శ్రీనివాస్ ను కలిసి ప్రాజెక్టులో భాగమైన కెనాల్ బండ్ ప్లాంటింగ్ పై చర్చించి, ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వినియోగంలోకి తీసుకు వస్తున్న బాంబుసా తుల్డా అనే అరుదైన వెదురు జాతిని కెనాల్స్ పై పెంచాలని , నాటిన నాలుగో ఏడాది నుంచి 40 సంవత్సరాల వరకు ఆదాయం ఇస్తుంది అని , నీటి సంఘాలకు ప్రతి ఏడాది ఆదాయం లభిస్తుందని అన్నారు. ఈ ప్రక్రియ శర వేగంగా సాగేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి డిసి విజయ గోపాల రాజు, కాజులూరు డిసి లాకాని కృష్ణ చైతన్య, సిరిపురం డిసి పేపకాయల నారాయణరావు , ఎర్రపోతవరం డిసి సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి , ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## విపత్తుల్లో అధికారుల సేవలు అభినందనీయం..



**కొత్తపేట, మేజర్ న్యూస్** : ప్రకృతి విప త్తుల్లో అధి కారులు అందిం చిన సేవలను గుర్తించి ఉత్తమ సేవా అవార్డులు అందజేశారు.

ఇటీవలే సంభవించిన మంథా తుఫాన్ విపత్తుకి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయడంతో కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా,జాయింట్ కలెక్టర్ నిశాంతిల చేతుల మీదుగా కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్,తహశీల్దార్ డి.రాంబాబు,ఫైర్ ఆఫీసర్ పి.శ్రీనివాస్‌లు ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. అవార్డులను అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ పిజిఆర్ఎస్‌కు రెండు అర్జీలు



**పెద్దాపురం ,మేజర్ న్యూస్** : సోమ వారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి రెండు అర్జీలు వచ్చినట్లు మున్సి పల్ కమీషనర్ కె.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వచ్చినఅర్జీలనువెంటనే పరిష్కరించాల ని మున్సిపల్ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ యు. జ్యోతిరాణి ఆర్వో అచ్చుతరాజు, వెంకటలక్ష్మి, సుభాషిణి, సుజాత, సుబ్రహ్మణ్యం మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.